క్లుప్తంగా

వైఎస్సార్ బీమా అందజేత

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ పంచాయతీ పరిధి లక్ష్మీపురం గిరిజన కాలనీ చెందిన ఎస్ వెంకటేష్ (30) కుటుంబానికి మంగళవారం వైఎస్సార్ బీమా కింద తక్షణ నగదు రూ.10వేలను అందజేశారు. వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయన భార్య సుబ్బరత్నమ్మకు బీమా తక్షణ సాయాన్ని ఎంపీపీ సుబ్బలక్ష్మి, సర్పంచ్ వెంకటమ్మ, ఉపసర్పంచ్ మునిరాజా అందజేశారు.

విద్యా సామగ్రి పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని చల్లమాంబపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 35 మందికి మంగళవారం స్కూల్ మేళా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, బ్యాగు, పెన్నులు, గొడుగు తదితరాలు న్న కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ముని సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యతోనే పేదరికం దూరమౌతుందని తెలిపారు. హెచ్ఎం చిట్టిబాబు, సంస్థ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ సమావేశం

నాగలాపురం: మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో బుధవారం వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ స్థాయి సమావేశం ఎమ్మెల్యే ఆదిమూలం ఆధ్వర్యంలో జరుగుతుందని పార్టీ మండల కన్వీనర్ అపరంజిరాజు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. పార్టీ ఏడు మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సచివాలయ మండల కన్వీనర్లు, ఇతర ముఖ్య నాయకులు తప్పక హాజరు కావాలని కోరారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న మాధవి

నారాయణవనం: మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారిస్తే ఆర్థికంగా ఎదగవచ్చని డీఆర్‌డీఏ క్రాంతి పథం డీపీఎం మాధవి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలతో నేరుగా వారి ఖాతాలకే జమ చేస్తున్న నగదుతో స్వయం ఉపాధి, చేతి వృత్తుల అభివృద్ధికి వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయి సిబ్బందిపై ఉందన్నారు. మంగళవారం వైఎస్సార్ క్రాంతి పథం మండల కార్యాలయంలో వార్షిక ఆడిట్ రిపోర్ట్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన మాధవి మాట్లాడుతూ సంఘాలు ఆదాయ వనరులను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య ఆదాయాన్ని పెంచుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తామని ప్రమాణం చేశారు. సీసీలు నాగేంద్ర, సురేష్, మురళి, రాజేశ్వరి, అకౌంటెంట్ మల్లిక, గ్రామ సమైఖ్య లీడర్లు పాల్గొన్నారు.

ఆహ్వానం



వేలాయుధం శ్రీనివాసులు రెడ్డి

శ్రీకాళహస్తి : తిరుపతిలో జరుగనున్న సంప్రదాయ శిల్పం – వాస్తు శిల్పంపై వర్క్‌షాప్‌నకు పట్టణానికి చెందిన కలంకారీ శిల్పగురు అవార్డు గ్రహీత వేలాయుధం శ్రీనివాసులురెడ్డికి ఆహ్వానం అందింది. తిరుపతిలోని ఎస్వీ శిల్ప కళాశాలలో సెప్టెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు జరిగే వర్క్‌షాప్‌లో కలంకారి కళలో సాంకేతిక అంశాలపై ఈయన ఉపన్యాసం ఇవ్వనున్నారు. ఈమేరకు శిల్పకళాశాల నుంచి ఆయన ఆహ్వానం అందింది.

పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ



శ్రీకాళహస్తి: పట్టణంలో ఏసు ప్రేమ మందిరంలో మంగళవారం పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. గౌరవాధ్యక్షుడు పాస్టర్ సుందర్ రాజ్, వర్కింగ్ అధ్యక్షుడు పాస్టర్ జీవమణి ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబ్రో స్, ప్రధాన కార్యదర్శిగా రవి డేనియల్, కోశాధికారిగా రఫాయేల్, ఉపాధ్యక్షులుగా మణిబా బు, ఆశీర్వాదం, జాయింట్ సెక్రెటరీలుగా ఎలీషా, జోసఫ్, శాంపాల్ ఎన్నికయ్యారు. అడ్వైజర్లగా ఎలుమలై, రవికుమార్, నవీన్, జాకరయ్య, కేసీ ప్రేమ సుందర్, భాస్కర్, లీగల్ అడ్వకేట్‌గా విజయ్ కిరణ్‌జైన్, ట్రెజరర్‌గా సహం ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ప్రేమానందం, జోసెఫ్, రమేష్, ఎస్.లాజర్, పాస్టర్ లూకా, లెలిన్ బాబు, బత్తయ్య, ఐసాక్ , దేవ సహాయం, రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకున్నారు.

అమ్మను కొలిచి.. మొక్కులు చెల్లించి



విశేషాలంకరణలో అమ్మవారు



అమ్మవారి సేవలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంటలో గంగమ్మ జాతర సంబరాలు మంగళవారం మిన్నంటాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనానికి అశేషంగా తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. మహిళలు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నివేదించారు. నడివీధి గంగమ్మ వద్ద భక్తులకు పలువురు అంబళ్లు పోశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆలయ పరిసరాలు విద్యుద్దీపకాంతులతో అలరాలాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అర్ధరాత్రి పసుపుతో రూపొందించిన అమ్మవారి విగ్రహ ప్రతిమను ఊరేగింపు అనంతరం నడివీధిలో కొలువుదీర్చారు.

\- రేణిగుంట



ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి



పొంగళ్లు పెడుతున్న మహిళలు



అమ్మవారిని వేడుకుంటూ..



క్యూలో వేచిఉన్న భక్తులు

వైభవంగా త్రినేత్రుని కల్యాణం



పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం: ధర్మ ప్రచారంలో భాగంగా మండలంలోని కై లాసనాథకోనలో మంగళవారం శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వరస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దేవాదాయ శాఖ తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. దేవదాయ శాఖ ధర్మప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ప్రచార రథం గ్రామాల్లో భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఉదయం 10 గంటలకు కై లాసనాథకోనకు చేరుకున్న రథానికి కై లాసనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుబ్రమణ్యంయాదవ్, ఈవో కృష్ణనాయక్ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. రథంలో ఊరేగింపుగా వచ్చిన ఉత్సవర్లకు ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం ప్రభుత్వం తరపున సారె సమర్పించారు. అనంతరం కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎంపీపీ దివాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శివశంకర్, ఆలయ మాజీ చైర్మన్ భాస్కర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంఘాల లక్ష్యాలు అధిగమించాలి



మాట్లాడుతున్న ఏపీఎం స్వర్ణలత

సత్యవేడు: మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు లింకేజ్, స్త్రీనిధి, ఉన్నతి, జగనన్న తోడు లక్ష్యాలు అధిగమించాలని, సంఘాల బలోపేతానికి కృషి చేయాలని వీఓ లీడర్లకు ఏపీఎం ఎస్. స్వర్ణలత సూచించారు. మంగళవారం మధ్యాహ్నం మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం జరిగింది. ఏపీఎం మాట్లాడుతూ గత ఏడాది రూ.70 కోట్ల టార్గెట్‌ను సాధించామని, అలాగే ఈ ఏడాది బ్యాంకు లింకేజ్ రూ.51 కోట్లు, స్త్రీనిధి రూ.3.66 కోట్లు, ఉన్నతి రూ.2కోట్లు, జగనన్నతోడు 2.2 కోట్ల లక్ష్యాలను అధికమించేలా ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు. అనంతరం ప్రగతి నివేదిక తెలిపారు. 2022–2023 సంవత్సరంలో వైఎస్సార్ చేయూత కింద ఆవులు, బర్రెలు, మేకలు గొర్రెలు 652 అందించామని, 350 మంది మహిళలు బీఎంసీకి రోజు 3000 లీటర్లు పాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీసీ ఎస్ పయణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి శకుంతల, కోశాధికారి కోటేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా గోపూజ మహోత్సవం



గోమాతకు పూజ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పుత్తేరి గిరిజన కాలనీలో నూతనంగా నిర్మించిన గణపతి దేవాలయ కుంభాభిషేకాన్ని పురస్కరించుకుని మంగళవారం గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార మండలి జిల్లా సభ్యుడు పోతలరాజ్‌కుమార్, శ్రీశుక బ్రహ్మాశ్రమం మేనేజర్ ఈశ్వరస్వామి, ఎస్‌బీఐ విశ్రాంత మేనేజర్ పనబాక వేంకటేశ్వరరావు, సర్పంచ్ రామమ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన గోపూజలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈశ్వరస్వామి మాట్లాడుతూ గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని తెలిపారు. అనంతరం గోవింద నామ భజనలతో గో ప్రదర్శన నిర్వహించారు. భక్తులకు రక్షా కంకణాలను అందజేశారు.

డ్రాపౌట్‌ను బడిలో చేర్పించిన ఎంఈఓ



ద్విచక్రవాహనంపై బడికి తీసుకెళుతున్న టీచర్

బుచ్చినాయుడుకండ్రిగ: బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్న మండలంలోని కాంపాళెం గిరిజన కాలనీకి చెందిన విద్యార్థి లీలైయ్యను మంగళవారం మండల విద్యాశాఖాధికారి రవీంద్రనాథ్ గుర్తించి బీఎన్‌కండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. స్వయంగా విద్యార్థి ఇంటికి వెళ్లి ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని వచ్చి బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్ట ప్రకారం బడిఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలో ఉండాలని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతోపాటుగా ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, బెల్ట్, నోట్‌బుక్స్, డిక్షనరీ,షూస్ ఇవ్వడంతో పాటు రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను బడికి పంపితే అమ్మ ఒడి పథకంలో తల్లికి రూ. 14 వేలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, సీఆర్‌పీ ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

- దేశానికే ఆదర్శంగా జగనన్న పథకాలు
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



అత్తూరులో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలు ఇళ్లకు చేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు.మంగళవారం సాయంత్రం రేణిగుంట మండలం అత్తూరు, ఏటి వడ్డెన ఇండ్లు, అత్తూరు దళితవాడ, అరుంధతివాడ, అమ్మవారిపట్టెడ, ఎస్టీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. తొలుత ఆయనకు ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పంబజోళ్లు, పూలవర్షంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతన సచివాలయం, ఆర్‌బీకే భవనాలను, సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నవరత్నాల ద్వారా ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అర్హత ఉండి పథకాలు అందకుంటే దరఖాస్తు చేసుకుంటే వెంటనే లబ్ధి చేకూర్చాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికి నవరత్నాల పథకాల కింద సగటున రూ.4లక్షలుకు పైగా లబ్ధి చేకూరిందని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల హృదయాల్లో జగనన్న గూడు కట్టుకుపోవడం వల్ల గడప గడప కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తిని పాలించిన బొజ్జల కుటుంబం గెలిచాక, హైదరాబాద్‌లో కూర్చుని ఇక్కడి ప్రజలను గాలికొదిలేశారని విమర్శించారు. తాను గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల కష్ట,సుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు స్పష్టం చేశారు. సామాన్యులెవరికైనా కష్టం వస్తే శ్రీకాళహస్తిలోని పార్టీ కార్యాలయానికి వచ్చి చెప్పుకుంటే అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గత పెత్తందారీ పాలనకు, తాము అందిస్తున్న పేదల సంక్షేమ పాలనకు తేడాను ప్రజలే విజ్ఞతతో గుర్తించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కూడా జగనన్న ప్రజల నిండైన ఆశీర్వచనాలతో ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, సర్పంచ్ ప్రసాద్, వెంకట్రామిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నాదమునిరెడ్డి, రవిరెడ్డి, అత్తూరు త్రివిక్రమ్, పరందామయ్య, సుబ్రమణ్యం , బాలయ్య, మన్యం శ్రీనివాసులురెడ్డి, జువ్వల ధనంజయరెడ్డి, జువ్వల దయాకర్‌రెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆర్థిక నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్ దినేష్ రెడ్డి

శ్రీకాళహస్తి : స్వయం సంఘాల ఆర్థిక నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ఏరియా కో-ఆర్డినేటర్ కేవీదినేష్ రెడ్డి అన్నారు. మండలంలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం వైఎస్సార్ క్రాంతి పథం కింద పనిచేస్తున్న వీఓ లీడర్లకు, సీసీలకు ఆర్థిక నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పొదుపు కనీసం రూ.200 తగ్గకుండా పొదుపు చేయాలని తెలిపారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి పొదుపు, అంతర్గత అప్పులు, ఉన్నతి, స్త్రీ నిధి, బ్యాంక్ రుణాల చెల్లింపులను రికార్డుల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. సంవత్సరానికి ఒకసారి ఆడిట్ నిర్వహించి సంఘం లావాదేవీలు సభ్యులందరికీ వివరించాలని తెలిపారు. ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ సంఘాలు బాగుంటేనే మండల సమాఖ్య పటిష్టంగా ఉంటుందన్నారు. డీఆర్‌పీ చంద్రబాబు మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులు తయారీ కోసం సబ్సిడీ రుణాలు ఎక్కువ మంది ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు.

వీరభద్రస్వామికి విశేష పూజలు



విశేషాలంకరణలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. వర్షం కారణంతో సింహ వాహన సేవను రద్దు చేసి ఆలయంలో ఆస్థానం నిర్వహించారు. పది రోజుల ఉత్సవాలు సోమవారం సాయంత్రం ధ్వజారోహణంతో ప్రారంభమైనాయి. మంగళవారం ఉదయం అర్చకులు నిత్య కైంకర్యాలను పూర్తి చేశారు. 10 గంటలకు భద్రకాళీ, వీరభద్రస్వామి స్నపన తిరుమంజనం నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. వర్షం కారణంతో రాత్రి సింహ వాహన సేవను రద్దు చేశారు. కైంకర్యాలను పూర్తి చేసిన అర్చకులు ఉత్సవర్లను విశేషంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిష్టింప చేసి ఆస్థానం నిర్వహించారు. సూపరింటెండెంట్ ఏకాంబరం, ఆలయ అధికారి నాగరాజు, భద్రతా జమేదార్ రాజశేఖర్ తదితరులు పర్యవేక్షించారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ

తొట్టంబేడు(శ్రీకాళహస్తి) : శ్రీకాళహస్తి ఏరియా ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని జిల్లా కార్యదర్శి చలపతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏరియా అధ్యక్షుడిగా గురు, ఉపాధ్యక్షులుగా అనిల్, మనోజ్, నరసింహ, అశోక్, ప్రధాన కార్యదర్శిగా సురేష్, కార్య నిర్వహణ కార్యదర్శిగా చందు, సహాయ కార్యదర్శిగా కృనల్ సింగ్, పవన్, రాహుల్, కోశాధికారిగా దిలీప్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామన్నారు. సెప్టెంబర్ 3న తిరుపతిలో జరిగే జిల్లా మహాసభకు శ్రీ కాళహస్తి నుంచి పెద్ద ఎత్తున హాజరువుతామని తెలిపారు.

రేపటి నుంచి వెంగమాంబ వర్ధంతి ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: తరిగొండ వెంగమాంబ 206వ వర్ధంతి ఉత్సవాలు ఈనెల 24, 25వ తేదీల్లో తరిగొండ, తిరుపతి ప్రాంతాల్లో జరగనున్నాయి. ఇందులోభాగంగా తరిగొండలోని శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం 5.30 గంటల నుంచి ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీలక్ష్మీనృసింహస్వామి వారికి కల్యాణోత్సవం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో గురువారం ఉదయం 9 గంటలకు భక్తి సంగీత కార్యక్రమాలు, 10 గంటలకు వెంగమాంబ సాహిత్యంపై సదస్సు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది.

కన్స్యూమర్ క్లబ్‌లు ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్టూడెంట్స్ కన్స్యూమర్ క్లబ్‌లను ప్రారంభించారు. బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వినియోగదారుల హక్కులు చట్టాలు బాధ్యతలు తెలుసుకోవాలని తెలిపారు. నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలన్నారు. వినియోగదారుల సంఘం డివిజన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చంద్రబాబు మాట్లాడుతూ ఆహార కల్తీలు, సైబర్ నేరాలుపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

వేడుకగా ద్రౌపదీ కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



పురవీధుల్లో ఊరేగింపు

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట శ్రీద్రౌపదీధర్మరాజుల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ద్రౌపదీ కల్యాణం వేడుకగా జరిగింది. చేనేత సంఘం ఆధ్వర్యంలో ఉదయం స్వామి,అమ్మవార్లకు పలు రకాల అభిషేకాలతో విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. తిరుపతికి చెందిన భాగవతారిణి జోత్స్న బకాసుర వధ, ద్రౌపదీ కల్యాణం ఘట్టాలను హరికథా గానం చేశారు.

ద్రౌపదమ్మకు పుట్టింటి సారె

తిరునాళ్లలో భాగంగా ద్రౌపదమ్మకు మండలంలోని చెన్నంపల్లె గ్రామస్తులు మంగళవారం శాస్త్రోక్తంగా సారె సమర్పించారు. అనంతరం ద్రౌపద్మకు విశేష అలంకరణలు చేసి భక్తిప్రపత్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.